

సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలాల

## పారిశుధ్య పనులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

సైదాబాద్, అక్టోబర్ 10: పారిశుధ్య నిర్వహణలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. గురువారం జీహెచ్ఎంసీ మలక్‌పేట సర్కిల్ డీసీ, పారిశుధ్య నిర్వహణ అధికారుల, సిబ్బంది పని తీరుపై, మజ్లిస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలను అందించే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, పనుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సర్కిల్ పరిధిలో 830 మంది సిబ్బంది పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారని, మరో వంద మంది అవసరం ఉందని డిప్యూటీ కమిషనర్ ఎస్.జయంత్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారుల సూచనల మేరకు కొత్తవారిని నియమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ కార్పొరేటర్లు మినాజుద్దీన్, అబ్రార్, జీహెచ్ఎంసీ మలక్‌పేట సర్కిల్ డీసీ ఎస్.జయంత్, ఏఎంహెచ్‌వో డాక్టర్ అనురాధ, సూపర్‌వైజర్ గోవింద్ రెడ్డి, జవాన్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన మజ్లిస్ ఎమ్మెల్యేలు

సైదాబాద్, అక్టోబర్ 10: మలక్‌పేట, నాంపల్లి నియోజకవర్గాల పరిధిలోని అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మజ్లిస్ పార్టీ ఎమ్మెల్యే అహ్మద్ బలాల, మాజీద్ హుస్సేన్ గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని తన కార్యాయలంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రటనలో తెలిపారు. రెండు నియోజకవర్గాల పరిధిలోని పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులకు ఆదేశాలను జారీ చేయాలని, కొత్త పనులకు సంబంధించిన ప్రతిపాదనలను, నిధులను మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు.

## ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



వినయ్‌నగర్‌కాలనీలో మాతా కీ చౌకీ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సినీ నటులు తనికెళ్ల భరణి, చికోటీ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

సైదాబాద్, అక్టోబర్ 10: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు తెలిపారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని వినయ్‌నగర్ కాలనీలో చికోటి ప్రవీణ్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాతా కీ చౌకీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, సినీ నటులు తనికెళ్ల భరణి, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై అమ్మవారి పూజలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మేయర్



బడంగ్‌పేట, అక్టోబర్ 10: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్‌తో కలిసి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. కాలనీల్లో అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



దసరా పర్వదినం సందర్భంగా చైతన్యపురి కాలనీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన పారిశుధ్య, జలమండలి కార్మికులను సత్కరించారు. కాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు మల్లె కృష్ణమూర్తి, సంక్షేమ సంఘం ప్రతినిధులు. - ఎల్బీనగర్, అక్టోబర్ 10

## ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 10: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 1వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

### బీపీఈడీ, డీపీఈడీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీపీఈడీ, డీపీఈడీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి ఈనెల 21 వరకు టీఎస్ ఆన్‌లైన్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రూ.200 అపరాధ రుసుముతో కలిపి 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరేవారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి, ఈనెల 30వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించి..

మన్సూరాబాద్, అక్టోబర్ 10: తప్పిపోయిన దివ్యాంగురాలైన ఓ చిన్నారి ఆచూకీని పోలీసులు కనుగొని తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మల్లయ్య కథనం ప్రకారం.. ఎల్బీనగర్, మజీద్‌గల్లీలో నివాసముంటున్న పార్థసారథి, వైష్ణవి దంపతుల కూతురు దివ్యాంగురాలైన వేదవల్లి ఆడుకుంటూ బయటకు వెళ్లి తప్పిపోయింది. బాలిక ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లో వెతికినా జాడ తెలియరాకపోవడంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై మల్లయ్య నేతృత్వంలో పోలీసు సిబ్బంది పరిసర కాలనీల్లో సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. ఎస్‌బీహెచ్ కాలనీలో బాలిక ఉన్నట్లు గుర్తించారు. బాలికను క్షేమంగా స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

# సద్దుల సౌభాగ్యం

- వెళ్లి రావమ్మా.. వెతలు తీర్చమ్మా..
- సంబురంగా సద్దుల బతుకమ్మ
- పూల వనంగా వీధులు
- తీరొక్క బతుకమ్మలతో కొత్త కళ
- ఆటపాటలతో దద్దరిల్లిన వీధులు
- సౌభాగ్యాలివ్వమంటూ గౌరమ్మకు వీడ్కోలు

ఊరు.. వాడ పూలవనమైంది.. ఆడపడుచుల ఆనందం ఉప్పొంగింది. సద్దుల సంబురం నింగినంటింది. తొమ్మిదిరోజుల వేడుక కనుల పండువగా ముగిసింది. వెళ్లు గౌరమ్మా.. మళ్లీ రావమ్మా అంటూ మహిళా లోకం వినమ్రంగా వేడుకుంది. రోజుకో రీతిలో సాగిన బతుకమ్మ ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో గురువారం సాయంత్రం ముగిశాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ వైభవాన్ని చాటాయి. ఎల్బీ నగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల్లో వేలాది బతుకమ్మలు కొలువుదీరాయి. ఆడబిడ్డల ఆటపాటలతో వీధులు మార్మోగాయి. సౌభాగ్యాలివ్వమని గౌరీదేవిని వేడుకుంటూ బతుకమ్మలను ఘనంగా సాగనంపారు



ఆర్కేపురం: వాసవికాలనీలో బతుకమ్మతో చిలుక మధుర



మన్సూరాబాద్: దుర్గాదేవి రూపంలో బతుకమ్మను అలంకరించిన ఉప్పల స్వప్న



ఆర్కేపురం: అల్కాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. బతుకమ్మ ఆడుతున్న మాజీ కార్పొరేటర్ దేప సురేఖ



మన్సూరాబాద్: వేలాదిగా తరలివచ్చి మన్సూరాబాద్ పెద్దచెరువులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



శ్రీహరిహర మైసమ్మ క్షేత్రంలో తయారు చేసిన బతుకమ్మలతో మహిళలు..



గుర్రంగూడ శ్రీనివాసపురం కాలనీ స్ట్రీట్ నం.11లో..



ఎల్బీనగర్: మోహన్‌నగర్ కమర్షియల్ టాక్స్ కాలనీలో..



ఆర్కేపురం: కొత్తపేట పీవీటీ మార్కెట్ ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మతో పీవీటీ మార్కెట్ కమిటీ ప్రతినిధులు



మన్సూరాబాద్: పెద్దచెరువులో బతుకమ్మ ఉత్సవాలను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



సైదాబాద్: శ్రీహరిహర మైసమ్మ క్షేత్రంలో అమ్మవారి వద్ద బతుకమ్మలకు పూజలు చేస్తున్న మహిళలు



ఆర్కేపురం: సరూర్‌నగర్‌లో బతుకమ్మతో చిన్నారి



సైదాబాద్: శ్రీహరిహర మైసమ్మ క్షేత్రం ఆలయం ఆవరణలో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు



హయత్‌నగర్: సూర్యనగర్ కాలనీలోని భవానీదేవి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో..



మలక్‌పేట: శ్రీపురం కాలనీ స్వర్ణ చతుర్భుజి పార్కు వద్ద..



మన్సూరాబాద్: సెవన్‌హిల్స్‌కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## పేకాట ఆడుతున్న ఎనిమిది మంది అరెస్ట్

మన్సూరాబాద్, అక్టోబర్ 10: పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, మమతానగర్ కాలనీ, లక్ష్మీప్రైడ్ రెసిడెన్సీ ఫ్లాట్ నం.301లో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం మేరకు సదరు ఫ్లాట్‌పై పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న బైరామల్‌గూడ, సాయిరాంనగర్ కాలనీకి చెందిన మక్కపాటి శ్యాంసుందర్, సూర్యానగర్ కాలనీకి చెందిన కర్ణ లలితకిశోర్, రాక్‌టౌన్‌కాలనీకి చెందిన వేముల కృష్ణారెడ్డి, ఖమ్మం, ఇల్లందుకు చెందిన బట్టడనంద కిశోర్, చాణక్యపురికాలనీకి చెందిన మందాడి శ్రీనివాస్‌రెడ్డి, బాలాపూర్, జల్‌పల్లికి చెందిన సురెడ్డి గోపాల్‌రెడ్డి, బడంగ్‌పేట్‌కు చెందిన మాదాల శివకుమార్, ఇంద్రప్రస్తకాలనీకి చెందిన నిమ్మల శంకర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.79, 250 వేల నగదు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# అయిగిరి నందిని.. విశ్వవినోదిని..



సైదాబాద్: ఆస్మాన్‌ఘడ్ భూలక్ష్మిబస్తీ మండపంలో.. మడిగల విజయ్‌భాస్కర్ రెడ్డి, శ్రీధర్, శ్రీకాంత్ తదితరులు



మన్సూరాబాద్: వీకర్‌సెక్షన్‌కాలనీ కామునికాంతలో.. మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, తదితరులు




చంపాపేట: కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలోని అమ్మవారి శరన్నవరాత్రి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, తదితరులు



శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి దేవాలయంలో..



ఆర్కేపురం: గ్రీన్‌హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో పుష్పలతారెడ్డి, భూపాల్‌రెడ్డి, తలాటి రమేశ్‌నేత



హయత్‌నగర్: హైకోర్టు కాలనీలో శివశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం




మలక్‌పేట: పోచమ్మ దేవాలయంలో సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న విగ్రహ దాత పీటీ.శంకర్ ముదిరాజ్, శ్రీధర్, భక్తులు



మహిషాసురమర్ధిని చిత్తారమ్మ



కందుకూరు: అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సాధ మల్లారెడ్డి, తదితరులు



మన్సూరాబాద్: సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని స్వయంభూ పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు